ChimataMusic.com
Patha Patala Parnasala

# తలకి నీళ్ళోసుకుని.. కురులారబోసుకుని.. నిలుసుంటే

చిత్రం: మాయదారి మల్లిగాడు (1973)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

తలకి నీళ్ళోసుకుని.. కురులారబోసుకుని.. నిలుసుంటే..

నువ్వు నిలుసుంటే నా మనసు నిలవనంటది..

ఎంత రమ్మన్నా నిన్నొదిలి రానంటది

తలకి నీళ్ళోసుకుని.. తడియారబెట్టుకుని.. నిలుసుంటే..

నువ్వు నిలుసుంటే.. నా మనసు నిలవనంటది..

ఎంత రమ్మన్నా నిన్నొదిలి రానంటది

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

పొద్దుపోని సూరీడు.. పొంచి పొంచి సూస్తుంటే

పొద్దుపోని సూరీడు.. పొంచి పొంచి సూస్తుంటే

ముద్దు మొగం మీద నీటి ముత్తాలు మెరుస్తుంటే

సొగసులకే బానిసను పిల్లోయ్.. నీ సొగసులకే బానిసను పిల్లోయ్

తడిసి తడిసి నీళ్ళల్లో.. నీ బిరుసెక్కిన కండరాలు

తడిసి తడిసి నీళ్ళల్లో.. నీ బిరుసెక్కిన కండరాలు

నీరెండ ఎలుగులో నిగా నిగా మంటుంటే

మగసిరికి దాసినోయ్ మావా.. నీ మగసిరికి దాసినోయ్ మావా

తలకి నీళ్ళోసుకుని.. కురులారబోసుకుని.. నిలుసుంటే..

నువ్వు నిలుసుంటే నా మనసు నిలవనంటది..

ఎంత రమ్మన్నా నిన్నొదిలి రానంటది

<u>చరణం 2:</u>

ఆరీఆరని కోక.. అరకొరగా సుట్టుకుంటే

ఆరీఆరని కోక.. అరకొరగా సుట్టుకుంటే

దాగీదాగని అందం దా దా అంటుంటే

దాహమేస్తున్నాది పిల్లోయ్.. సెడ్డ దాహమేస్తున్నాది పిల్లోయ్

సూస్తున్న నీ కళ్ళు.. సురకత్తులవుతుంటే

సూస్తున్న నీ కళ్ళు.. సురకత్తులవుతుంటే

ఓపలేక నా ఒళ్ళు వంకరలు పోతుంటే

ఏడుపొస్తున్నాది మావోయ్.. సెడ్డ ఏడుపొస్తున్నాది మావోయ్

తలకి నీళ్ళోసుకుని.. తడియారబెట్టుకుని.. నిలుసుంటే..

నువ్వు నిలుసుంటే.. నా మనసు నిలవనంటది..

ఎంత రమ్మన్నా నిన్నొదిలి రానంటది

ChimataMusic.com
Patha Patala Parnasala

<u>చరణం 3:</u>

సల్లగాలి ఆపక్క.. సలిసలిగా సోకుతుంటే

పిల్లగాలి ఈపక్క.. ఎచ్చెచ్చగ ఏపుతుంటే

నడిమద్దె నలిగాను పిల్లోయ్..

ఈ పక్క ఆ పక్క ఇరకాటం నీకుంటే

నాకెదటేమో కుర్రతనం.. ఎనకేమో కన్నెతనం..

ఎటుపోతే ఏమౌనోయ్ మావోయ్.. హోయ్ హోయ్ హోయ్.. హో

తలకి నీళ్ళోసుకుని.. కురులారబోసుకుని.. నిలుసుంటే..

నువ్వు నిలుసుంటే నా మనసు నిలవనంటది..

ఎంత రమ్మన్నా నిన్నొదిలి రానంటది